క్లుప్తంగా

అన్ని వర్గాల సంక్షేమమే మోదీ ధ్యేయం



సుభాష్‌నగర్: దేశంలోని అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని ప్రముఖులను సోమవారం ఆయన కలిసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 9ఏళ్ల సుపరిపాలనపై ముద్రించిన పుస్తకాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటిని వృథా చెయ్యొద్దు



ధర్పల్లి: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగు నీటిని వృథా చేయవద్దని ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రామడుగు ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు సాగు నీటిని ఆమె సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాజెక్టు పరిధిలో గల రెండు కాలువల ద్వారా ఏడు వేల ఆయకట్టుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌యాదవ్, నాయకులు హన్మంత్‌రెడ్డి, సుభాష్, మురళి, సురేందర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం బీసీ రాజకీయ ప్లీనరికి సంబంధించి పోస్టర్లను సంఘ సభ్యులు ఆవిష్కరించారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. ఈ నెల 15న హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరగనున్న ప్లీనరీ సమావేశానికి తరలిరావాలన్నారు. దర్శనం దేవేందర్, బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, చెరుకు లక్ష్మణ్‌గౌడ్, గంగాధర్, బసవ కుమార్, దయానంద్, నిఖిల్ పాల్గొన్నారు

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు వారు సోమవారం నగరంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనంచేశారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. విద్యారంగం సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందన్నారు. 12న నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు గోపాల్, అంజలి, విఘ్నేష్, గణేష్, రాజేశ్వర్, కిరణ్, జ్వాలా, రవీందర్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల తనిఖీ



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం డీఈవో దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో గణితం, సాంఘిక శాస్త్రం బోధించేందుకు ఉపాధ్యాయులను నియమిస్తామని డీఈవో తెలిపారు. ప్రాథమిక పాఠశాల నుంచి ఒకరిని, నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి మరొక ఉపాధ్యాయుడిని ఇక్కడ నియమిస్తామని పేర్కొన్నారు. దీంతో డీఈవో, ఎంఈవోలకు ఎస్ఎంసీ చైర్మన్ అమీర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏడేళ్లయినా అద్దె భవనాల్లోనే..

- మోపాల్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల దుస్థితి
- అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసేందుకు సిద్ధమైన యజమాని!



ఎంపీడీవో కార్యాలయం (ఫైల్)

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం మోపాల్ మండలాన్ని ప్రకటించి ఏడేళ్లు గడిచినా.. ప్రభుత్వ లక్ష్యం మాత్రం నేటికీ నెరవేరడంలేదు. అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతుండటంతో ప్రజలకు కనీస వసతులు కల్పించడం లేదు. నేటికీ తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, ఎంఈవో, ఎంపీడీవో, ఐకేపీ ఏపీఎం, ఈజీఎస్, తదితర శాఖలకు సొంతభవనాలు లేవు. ఇప్పటికీ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ అద్దెభవనాల్లోనే కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కొరత పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇటీవల ఎంపీడీఓ కార్యాలయానికి స్థలం కేటాయించినా.. నిధుల్లేక భవన సముదాయ నిర్మాణానికి జాప్యమౌతోంది. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌కు కూడా స్థలం కేటాయించినట్లు తెలిసింది.

పేరుకుపోయిన అద్దె బకాయిలు..

మోపాల్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ఐకేపీ కార్యాలయం అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఈయేడాది జనవరి నుంచి తహసీల్దార్ కార్యాలయం, ఏడాదిన్నరపైగా ఎంపీడీవో కార్యాలయ అధికారులు అద్దె చెల్లించడం లేదు. దీంతో సుమారు రూ.3లక్షలకుపైగా అద్దె బకాయిలు పేరుకుపోయాయి. దీంతో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఇంటి యజమాని గతంలో పలుమార్లు ప్రజావాణికి ఫిర్యాదు చేయడంతో పాటు తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన ఘటనలు ఉన్నాయి. అద్దె కోసం యజమాని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. అధికారులు మాత్రం రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం నేడో.. రేపో ఆయా కార్యాలయాలకు తాళం వేసేందుకు ఇంటి యజమాని సిద్ధమైనట్లు తెలిసింది.

కనీస సౌకర్యాలు కరువు..

తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. కార్యాలయాల్లో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు, మరోవైపు ప్రజలకు కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, అధికారులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. కార్యాలయాల ఆవరణలో కూర్చోవడానికి కూడా స్థలం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే సముదాయంలో నిర్మించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వారం రోజుల్లో అద్దె చెల్లిస్తాం..

మోపాల్ ఎంపీడీవో కార్యాలయంతోపాటు ఈజీఎస్‌కు కలిపి ప్రతినెలా రూ.12వేలు అద్దె చెల్లిస్తాం. ఏడాదిన్నర నుంచి అద్దె బకాయి ఉన్న మాట వాస్తవమే. సుమారు రూ.2లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. ఇంటి యజమాని తరచూ కార్యాలయానికి వస్తున్నారు. ఉన్నతాధికారులు, ఎంపీపీతో చర్చించి ఈ వారంలో అద్దె చెల్లిస్తాం.

–లింగం నాయక్, ఎంపీడీవో, మోపాల్

పెండింగ్ బిల్లులను చెల్లించాలి



నగరంలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నిజామాబాద్‌అర్బన్/ఖలీల్‌వాడి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ సహా వివిధ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో సోమవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. నగరంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. ఎండీఎం కార్మికుల బిల్లులు రాకపోవడంతో వారు అప్పుల పాలయ్యారని, ఆస్తులు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే నిజామాబాద్ ఎంఈవో కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు, ఎండీఎం కార్మికులు సమ్మె నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

సుభాష్‌నగర్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు నూర్జహాన్, రమేష్‌బాబు హెచ్చరించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు సోమవారం అంగన్‌వాడీల డిమాండ్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివచ్చారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులు, ప్రభుత్వానికి విన్నవించినా.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమల్జేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేవగంగు, ప్రధాన కార్యదర్శి స్వర్ణ, ప్రజాసంఘాలు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి





డిచ్‌పల్లిలోమాట్లాడుతున్న జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసు.. సిరికొండలో సమ్మె చేస్తున్న కార్మికులు

డిచ్‌పల్లి: గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బందిని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసు డిమాండ్ చేశారు. మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఐదో రోజు కొనసాగింది. సమ్మె శిబిరాన్ని దాసు సందర్శించి, మాట్లాడారు. కార్మికులకు అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని, ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. యూనియన్ జిల్లా నాయకులు భూమన్న, జేఏసీ మండల కన్వీనర్ జీపీ గంగాధర్, పంచాయతీ కార్మికులు సాయిలు, లక్ష్మీ, గంగవ్వ, రాజారాం, అశోక్, కవిత, గంగారాం, శివ, భారతి తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న జీపీ కార్మికులకు సోమవారం కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు ఖాజామోహినొద్దీన్ సంఘీభావం తెలిపారు. నాయకులు బాలఇయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్, గంగన్న పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి జీపీ కార్మికుల ర్యాలీ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో సోమవారం జీపీ కార్మికుల సమ్మెలో భాగంగా ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దాసు, జిల్లా ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు భూమన్న, ప్రధాన కార్యదర్శి శివకుమార్, జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పన్ను బకాయిలను వెంటనే చెల్లించండి



టోల్‌ప్లాజా ఎదుట బైఠాయించిన గ్రామస్తులు

ఇందల్వాయి: ఇందల్వాయి టోల్‌ప్లాజా నుంచి ఇందల్వాయి గ్రామపంచాయతీకి పన్నుల రూపంలో రావాల్సిన రూ.ఏడు లక్షల అరవై వేలను వెంటనే చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు టోల్‌ప్లాజా కార్యాలయ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ప్లాజా మేనేజర్‌కు, ఎన్‌హెచ్ఏఐ పీడీకి నోటీసులు అందించారు. మూడు రోజుల్లో బకాయిలు రాకపోతే గ్రామస్తులందరూ ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ సత్తెమ్మ, ఎంపీటీసీ సుధాకర్, ఉపసర్పంచ్ రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



ఇందల్వాయి: నిజామాబాద్‌కు చెందిన తిరునగిరి స్వాతి, సప్తగిరి దంపతులు సోమవారం గన్నారం ప్రాథమిక పాఠశాలలో 114 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. హెచ్ఎం వీరలక్ష్మి, సర్పంచ్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు..



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని శుభోదయం పాఠశాలలో దివ్యాంగులకు అర్గుల్ ఉపసర్పంచ్ గోర్త రాజేందర్ సోమవారం తన జన్మదినం సందర్భంగా బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు. ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్స్..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కుమార్‌గల్లి, ఖలీల్‌వాడి ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను టీఎస్‌డబ్ల్యూ సీడీపీ చైర్‌పర్సన్ ఆకుల లలిత పంపిణీ చేశారు. ఆకుల లలిత రాఘవేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

జక్రాన్‌పల్లి పాఠశాలకు విరాళం




జక్రాన్‌పల్లి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుమ్మరి సంఘం తరుపున రూ.15వేల విరాళాన్ని అందజేశారు. అలాగే చింతలపల్లి గంగారెడ్డి రూ.5వేల విరాళం అందజేశారు. ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి వసతి కల్పించాలి

సుభాష్‌నగర్: డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో నీటివసతి కల్పించాలని పీడీఎస్‌యూ నాయకులు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. నాయకులు సతీష్, గబ్బర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యావకాశాలను అందిపుచ్చుకోవాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు విదేశాల్లో లభిస్తున్న ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకోవాలని తెయూ పూర్వ విద్యార్థి రాకేష్ సూచించారు. రాకేష్ ప్రస్తుతం తైవాన్ దేశంలోని నేషనల్ డొంగ్వా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నారు. సోమవారం ఆయన తెయూను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. ఫార్మసీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు తెరవే జిల్లా కార్యవర్గ సమావేశం

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా తెలంగాణ రచయితల వేదిక జిల్లా కార్యవర్గ సమావేశం ఈ నెలా 12న(రేపు) బస్టాండ్ సమీపంలో గల హరిచరణ్ మార్వాడి పాఠశాలలో సాయంత్రం జరుగుతుందని జిల్లా ప్రతినిధులు ప్రేమ్‌లాల్, వేముల శేఖర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి హాజరై ప్రత్యేక ప్రసంగం చేయనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

13న 'అర్చక సంఘం' ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని గాజులపేట్ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ఈ నెలా 13న ధూప దీప నైవేద్య ఉమ్మడి జిల్లాల అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అర్చక సంఘాల అధ్యక్షులు రాచప్పా, అంజన్నస్వామిలు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా ముఖ్యఅతిథిగా, అర్చకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ్ శర్మలు హాజరు కానున్నారని వారు తెలిపారు.

29న విశ్వ కీర్తి అవార్డుల ప్రదానోత్సవం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ నెలా 29న వేవా(విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం) నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య విశ్వ స్ఫూర్తి, విశ్వ కీర్తి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు వీవా జిల్లా అధ్యక్షుడు గోపాల కృష్ణాచార్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగంలో ఉత్తమ ప్రతిభ చాటిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు పురస్కారాలనూ, నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విశ్వబ్రాహ్మణ ఉద్యోగులకు, ఉత్తమ పురస్కారాలు పొందిన ఉద్యోగులకు తదితరులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగిన వారు 9492481288, 9550469917 నంబర్లను సంప్రదించాలని కోరారు.

నియామకం..



ఖలీల్‌వాడి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టీపీసీసీ ఎన్నారై కమిటీని ఆదివారం ప్రకటించగా నిజామాబాద్‌కు చెందిన కొడవు శుశ్రుత్ పటేల్‌కు స్థానం లభించింది. జిల్లాకు చెందిన కొడవు శుశ్రుత్ పటేల్‌ని యూత్ కమిటీ కో-చైర్మన్‌గా నియమిస్తూ రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా..



జక్రాన్‌పల్లి: మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా సొప్పరి సుధీర్, రహమత్ అలీలు నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కి యాదవ్ వారికి నియామక పత్రాలను అందజేశారు. యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు నరేష్, మండల అధ్యక్షుడు సొప్పరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలి



రుద్రూర్: కొత్త, పాత భేదాలు చూపకుండా బీఆర్‌ఎస్ నాయకులందరూ పార్టీ పటిష్టత కోసం కలిసికట్టుగా పని చేయాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోతంగల్ మండలం హంగర్గాఫారంలో సోమవారం చేతన్‌నగర్, హంగర్గా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 20మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, హంగర్గాఫారం సర్పంచ్ ఎజాజ్‌ఖాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ రామిరెడ్డి, శ్రీనివాస్‌రావు, కిశోర్‌బాబు పాల్గొన్నారు.

నగర ఓటర్ల జాబితా పరిశీలన



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగర పరిధిలోని ఓటర్ల జాబితా పరిశీలన వేగంగా సాగుతోంది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 7గంటల వరకు మున్సిపల్ అధికారులు, సూపర్‌వైజర్‌లు, ఉద్యోగులు, బీఎల్వోలు ఓటర్ల ప్రక్రియలో బిజీబిజీగా ఉన్నారు. సెలవు రోజైనా శని, ఆదివారాల్లో కూడా ఓటర్ల ఏరివేతలో నిమగ్నమయ్యారు. కంప్యూటర్‌లో కూడా ఆన్‌లైన్ చేస్తున్నారు. నార్త్, సౌత్ తహసీల్దార్‌లు సుదర్శనం, ప్రసాద్, ఆర్‌వో నరేందధర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



బాల్కొండ: వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిర్మల్ బీఈవో పీఆర్వో బడుగు స్వామి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన రోడ్డు భద్రత నియమాలపై వాహనాదారులకు అవగాహన కల్పించారు. వాణిజ్య, భారీ వాహనాలకు రిఫ్లెక్సన్ స్టిక్కర్స్‌ను అతికించారు. ఉప సర్పంచ్ షేక్ వాహబ్, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,650	వెండి (కిలో)	74,300
22 క్యారెట్స్	55,916		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	200
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	100	గాజరుగడ్డ	30	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	80	100
బీరకాయ	35	70	దోసకాయ	20	40
దొండకాయ	35	70	ఆలుగడ్డ	17	30
జిర్నసుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

– ఇందూరు

సిర్పూర్ కోట పరిశీలన



మోపాల్: మండలంలోని సిర్పూర్‌లో గల పురాతన కోటను ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ స్థానిక నాయకులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. కోటలో చేపట్టే అభివృద్ధి పనులపై పలు సూచనలు, సలహాలు చేశారు. వీలైనంత త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ముత్యంరెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఉమాపతిరావు, మోహన్‌రెడ్డి, దేవేందర్, నరేష్, రాంగోపాల్, సత్యనారాయణ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రంగబలి (తెలుగు) - 1.30 సర్కిల్ (తెలుగు) - 4.30 ఎస్‌పీవై (తెలుగు) - 7.30 ఓ సాథియ (తెలుగు) - 10.20
స్క్రీన్-2	భాగ్‌సాలే (తెలుగు) - 10.30, 4.40 7.25, 10.30 ఇన్‌సైడ్స్ ది రెడ్ డీ-1.25
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు) -10.35 , 1.20, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సామజవరగమన (తెలుగు) - 12.10 రంగబలి (తెలుగు) - 3.10, 9.50 ఆదిపురుష్ (తెలుగు) 3డీ - 6.05
స్క్రీన్-2	ఇన్‌సైడ్స్ (తెలుగు) - 11.20, 7.11 పీఎం (తెలుగు) - 1.50 ఇన్‌సైడ్స్ (ఇంగ్లీష్) - 4.55, 10.05 భాగ్ సాలే (తెలుగు) - 7.25
స్క్రీన్-3	సర్కిల్ (తెలుగు) - 1.10 ఎస్‌పీవై (తెలుగు) - 4.00 సామజవరగమన (తెలుగు) - 7.10 ఓ సాథియ (తెలుగు) - 10.10
స్క్రీన్-4	భాగ్‌సాలే (తెలుగు) - 1.05 బుబీ (తెలుగు) - 3.45 రుద్రాంగి (తెలుగు) - 6.30 సత్య ప్రేమ్ కథ (హిందీ) - 9.30
దేవి	ఎస్‌పీవై (తెలుగు) - 11.15, 2.15 రుద్రంగి - 6.15, 9.15
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	రంగబలి
విజయ్	ఆది పురుష్ (తెలుగు)